# దక్షిణామూర్తి ఉపనిషత్తు

– బ్రహ్మశ్రీ మంగిపూడి వేంకట శాస్త్రి

**ఉపోద్ఘాతము :**

దక్షిణామూర్తి ఉపనిషత్. ఇది కృష్ణయజుర్వేద శైవఉపనిషత్. ఇది గద్యపద్యాత్మకంగా ఉంది. మార్కండేయమహర్షి శౌనకాదులకు ఉపదేశించిన శివతత్త్వజ్ఞానము ఇందులో ఉంది. మంత్రము, దేవతాధ్యానవిధి. ఉపాసనాక్రమము అంతాకూడా వివరింపబడినది. మౌనవ్యాఖ్య ద్వారానే సంపూర్ణబ్రహ్మతత్త్వమును సనకాదులకు ఉపదేశించిన దక్షిణామూర్తి యొక్క అనుగ్రహమునకు ఈ ఉపనిషత్ యొక్క  పఠనం ముఖ్యం. అట్లే ఇందులో ఉపదేశించిన విధంగా ఉపాసనచేయడం మోక్షఫలప్రదం అనంతరం యథాశక్తి అనువాదం.

## శ్రీ గణేశాయ నమః

బ్రహ్మావర్తమునందలి మహాభాండీరము అనే ప్రదేశంలో మఱ్ఱిచెట్టు క్రింద చేస్తున్నటువంటి గొప్ప సత్రయాగము కొరకు వచ్చినవారైన శౌనకుడు మొదలైన మహర్షులు సమిధలు చేతపట్టినవారై, అక్కడకు వచ్చినటువంటి చిరంజీవి అగు మార్కండేయమహర్షిని సమీపించినవారై తత్వమును తెలుసుకోవాలి అనే కోరికతో ఈవిధంగా అడిగారు “ఓ మహార్షి నీవు దేనిచేత చిరంజీవివి అయినావు? దేనిచేత బ్రహ్మానందమును అనుభవిస్తున్నావు? దయతో మాకు చెప్పగలవు” అని ప్రార్థించారు. అప్పుడు మార్కండేయమహర్షి ఈవిధంగా పలికారు. "పరమరహస్యమైన శివతత్వ జ్ఞానముచేతనే నేను చిరంజీవిని అయినాను. అలాగే బ్రహ్మానందమును అనుభవిస్తున్నాను” అనిచెప్పెను. అప్పుడు వారు ఇలా అడిగారు ఏమిటి ఆ

శివతత్వజ్ఞానము. దానిలో దేవత ఎవరు? మంత్రము ఏమిటి? ఏ ముద్ర ప్రదర్శించాలి? ఏ సాధనము ఉపయోగించాలి? ఇవి అన్నీ దయతో మాకు తెలుపుము అని ప్రార్థించారు.

ప్రళయకాలంలో ఈ కనిపిస్తున్నటువంటి సమస్తజగత్తును తనయందు లయంచేసుకుని ఆత్మాను సంధానంచేసుకుని ఆనందస్వరూపుడై ఉన్నాడో అట్టి స్వామియే ఈ మంత్రాధిదేవతగా ఉన్నాడు. ఆయననే దక్షిణామూర్తి అనిఅందురు. ఈ దక్షిణామూర్తి మంత్రమునకు బ్రహ్మఋషి, గాయత్రీ చందస్సు. అట్టి ఈ మంత్రము ఇరవై నాలుగు అక్షరములు కలిగియున్నది. ఇప్పుడు చెప్పబోవు విధంగా స్వామిని ధ్యానించి తరువాత జపమును ఆచరించాలి.

వెండివలె తెల్లగా ప్రకాశించువాడు స్ఫటికమువలే శుద్ధమైనవాడు, ముత్యములతో చేసిన అక్షమాలను చేతియందు ధరించువాడు, మృతసంజీవినీ విద్యతో నిర్మించిన అమృతకలశమును కూడా చేతియందుకలవాడు. శిరస్సున చంద్రుడు కలవాడు, మూడుకన్నులు కలవాడు. అనేకభూషణములతో ప్రకాశిస్తున్నటువంటి దక్షిణామూర్తిస్వామిని ఈ విధంగా ధ్యానించవలెను.

అట్టి ఈ దక్షిణామూర్తి దేవతా ఉపాసనలో సాధకుడు వైరాగ్యమనే తైలముతో నింపిన భక్తి అనే వత్తితోకూడిన ప్రబోధము (పరమాత్మను గూర్చి తెలుపు ఉపనిషద్విచారము, నిత్యానిత్య వివేకము) అనే పూర్ణపాత్రలో జ్ఞప్తి (నిరంతరం దక్షిణామూర్తిని ధ్యానించుట) అనే దీపమును వెలిగించి ఆ దీపపు వెలుగులో ఈ లోకములోని చీకటి తొలగిపోగా చీకటిలేని ఈ లోకమును చూడవలెను. అనగా నిరంతరం దక్షిణామూర్తిస్వామిని ధ్యానం చేస్తూ ఉంటే ఈ ప్రాపంచికమైన జగత్తులో

మాయవలన దుఃఖితుడు కాడు. అట్లే ఆత్మశాశ్వతమైనది, మరియు ఆనంద స్వరూపమైనది కనుక, అట్టి ఆత్మస్వరూపుడు అయిన దక్షిణామూర్తి స్వామిని అంగన్యాస కరన్యాస ధ్యానా వాహనాది విధంగా సగుణసాకారరూపముగా ఉపాసిస్తూనే, ప్రబోధము అనే పాత్రలో పోసిన వైరాగ్యము అనే తైలంలో భక్తి అనే వత్తియందు జ్ఞప్తి అనే దీపంద్వారా చీకట్లుపోయినట్టుగా నిర్గుణపరమాత్మస్వరూపమును ఎరుగగలడు. తద్వారా అతను మార్కండేయమహర్షివలే చిరంజీవి కాగలడు. (త్రికాలాతీతుడైన పరమాత్మతానే అనే అనుభవరూపమైన జ్ఞానమునపొందగలడు అని మార్కండేయమహర్షి పరమరహస్యమైన శివతత్వజ్ఞానము అనే ఉపాసనాత్మకమైన జ్ఞానకాండను ఈ ఉపనిషత్తులో తెలియజేసాడు.

స్వస్తి

# దక్షిణామూర్త్యుపనిషత్

శ్లో. యన్మౌనవ్యాఖ్యయా మౌనిపటలం క్షణమాత్రతః ।
మహామౌనపదం యాతి స హి మే పరమా గతిః ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ దక్షిణామూర్త్యుపనిషత్ ప్రారంభః**

ఓం బ్రహ్మావర్తే మహాభాండీరవటమూలే మహాసత్రాయ సమేతా మహర్షయః శౌనకాదయస్తే హ సమిత్పాణయస్తత్త్వజిజ్ఞాసవో మార్కండేయం చిరఞ్జీవినముపసమేత్య పప్రచ్ఛుః కేన త్వం చిరం జీవసి కేన వానందమనుభవసీతి । పరమరహస్యశివ తత్త్వజ్ఞానేనేతి స హోవాచ । కిం తత్పరమరహస్యశివతత్త్వజ్ఞానం । తత్ర కో దేవః । కే మంత్రాః । కో జపః । కా ముద్రా । కా నిష్ఠా । కిం తజ్జ్ఞానసాధనం । కః పరికరః । కో బలిః । కః కాలః । కిం తత్స్థానమితి । స హోవాచ । యేన దక్షిణాముఖః శివోఽపరోక్షీకృతో భవతి తత్పరమరహస్యశివతత్త్వజ్ఞానం । యః సర్వోపరమే కాలే సర్వానాత్మన్యుపసంహృత్య స్వాత్మానందసుఖే మోదతే ప్రకాశతే వా స దేవః । అత్రైతే మంత్రరహస్యశ్లోకా భవంతి । మేధా దక్షిణామూర్తిమంత్రస్య బ్రహ్మా ఋషిః । గాయత్రీ ఛందః । దేవతా దక్షిణాస్యః । మంత్రేణాంగన్యాసః ।

ఓం ఆదౌ నమ ఉచ్చార్య తతో భగవతే పదం।
దక్షిణేతి పదం పశ్చాన్మూర్తయే పదముద్ధరేత్ ॥ ॥ 1 ॥

అస్మచ్ఛబ్దం చతుర్థ్యంతం మేధాం ప్రజ్ఞాం పదం వదేత్ ।
సముచ్చార్య తతో వాయుబీజం చ్ఛం చ తతః పఠేత్ ।
అగ్నిజాయాం తతస్త్వేష చతుర్వింశాక్షరో మనుః ॥ ॥ 2 ॥

**ధ్యానం**

స్ఫటికరజతవర్ణం మౌక్తికీమక్షమాలా
మమృతకలశవిద్యాం జ్ఞానముద్రాం కరాగ్రే ।
దధతమురగకక్ష్యం చంద్రచూడం త్రినేత్రం
విధృతవివిధభూషం దక్షిణామూర్తిమీడే ॥ ॥ 3 ॥

**మంత్రేణ న్యాసః**

ఆదౌ వేదాదిముచ్చార్య స్వరాద్యం సవిసర్గకం ।
పంచార్ణం తత ఉద్ధృత్య అంతరం సవిసర్గకం ।
అంతే సముద్ధరేత్తారం మనురేష నవాక్షరః ॥ ॥ 4 ॥

ముద్రాం భద్రార్థదాత్రీం స పరశుహరిణం బాహుభిర్బాహుమేకం
జాన్వాసక్తం దధానో భుజగబిలసమాబద్ధకక్ష్యో వటాధః ।
ఆసీనశ్చంద్రఖండప్రతిఘటితజటాక్షీరగౌరస్త్రినేత్రో
దద్యాదాద్యః శుకాద్యైర్మునిభిరభివృతో భావశుద్ధిం భవో నః ॥ ॥ 5 ॥

**మంత్రేణ న్యాసః**

తారం బ్రూంనమ ఉచ్చార్య మాయాం వాగ్భవమేవ చ ।
దక్షిణాపదముచ్చార్య తతః స్యాన్మూర్తయే పదం ॥ ॥ 6 ॥
*పాఠభేదః – బ్రహ్మర్షిన్యాసః*

జ్ఞానం దేహి పదం పశ్చాద్వహ్నిజాయాం తతో న్యసేత్ ।
మనురష్టాదశార్ణోఽయం సర్వమంత్రేషు గోపితః ॥ ॥ 7 ॥

భస్మవ్యాపాండురంగః శశిశకలధరో జ్ఞానమృద్రాక్షమాలా
వీణాపుస్తైర్విరాజత్కరకమలధరో యోగపట్టాభిరామః ।
వ్యాఖ్యాపీఠే నిషణ్ణో మునివరనికరైః సేవ్యమానః ప్రసన్నః
సవ్యాలః కృత్తివాసాః సతతమవతు నో దక్షిణామూర్తిరీశః ॥ ॥ 8 ॥

**మంత్రేణ న్యాసః**

తారం పరం రమాబీజం వదేత్సాంబశివాయ చ ।
తుభ్యం చానలజాయాం మనుర్ద్వాదశవర్ణకః ॥ ॥ 9 ॥

*పాఠభేదః – బ్రహ్మర్షిన్యాసః*

వీణాం కరైః పుస్తకమక్షమాలాం
బిభ్రాణమభ్రాభగలం వరాఢ్యం ।
ఫణీంద్రకక్ష్యం మునిభిః శుకాద్యైః
సేవ్యం వటాధః కృతనీడమీడే ॥ ॥ 10 ॥

విష్ణూ ఋషిరనుష్టుప్ ఛందః । దేవతా దక్షిణాస్యః ।

**మంత్రేణ న్యాసః**

తారం నమో భగవతే తుభ్యం వటపదం తతః ।
మూలేతి పదముచ్చార్య వాసినే పదముద్ధరేత్ ॥ ॥ 11 ॥

ప్రజ్ఞామేధాపదం పశ్చాదాదిసిద్ధిం తతో వదేత్ ।
దాయినే పదముచ్చార్య మాయినే నమ ఉద్ధరేత్ ॥ ॥ 12 ॥

వాగీశాయ తతః పశ్చాన్మహాజ్ఞానపదం తతః ।
వహ్నిజాయాం తతస్త్వేష ద్వాత్రింశద్వర్ణకో మనుః ।
ఆనుష్టుభో మంత్రరాజః సర్వమంత్రోత్తమోతమః ॥ ॥ 13 ॥

## ధ్యానం

ముద్రాపుస్తకవహ్నినాగవిలసద్బాహుం ప్రసన్నాననం
ముక్తాహారవిభూషణం శశికలాభాస్వత్కిరీటోజ్జ్వలం ।
అజ్ఞానాపహమాదిమాదిమగిరామర్థం భవానీపతిం
న్యగ్రోధాంతనివాసినం పరగురుం ధ్యాయామ్యభీష్టాప్తయే ॥ ॥ 14 ॥

## మౌనముద్రా

సోఽహమితి యావదాస్థితిః సనిష్ఠా భవతి ।
తదభేదేన మంత్రామ్రేడనం జ్ఞానసాధనం ।
చిత్తే తదేకతానతా పరికరః । అంగచేష్టార్పణం బలిః ।
త్రీణి ధామాని కాలః । ద్వాదశాంతపదం స్థానమితి ।
తే హ పునః శ్రద్దధానాస్తం ప్రత్యూచుః ।
కథం వాఽస్యోదయః । కిం స్వరూపం । కో వాఽస్యోపాసక ఇతి ।
స హోవాచ ।
వైరాగ్యతైలసంపూర్ణే భక్తివర్తిసమన్వితే ।
ప్రబోధపూర్ణపాత్రే తు జ్ఞప్తిదీపం విలోకయేత్ ॥ ॥ 15 ॥

మోహాంధకారే నిఃసారే ఉదేతి స్వయమేవ హి ।
వైరాగ్యమరణిం కృత్వా జ్ఞానం కృత్వోత్తరారణిం ॥ ॥ 16 ॥

గాఢతామిస్రసంశాంత్యై గూఢమర్థం నివేదయేత్ ।
మోహభానుజసంక్రాంతం వివేకాఖ్యం మృకండుజం ॥ ॥ 17॥

తత్త్వావిచారపాశేన బద్ధం ద్వైతభయాతురం ।
ఉజ్జీవయన్నిజానందే స్వస్వరూపేణ సంస్థితః ॥ ॥ 18 ॥

శేముషీ దక్షిణా ప్రోక్తా సా యస్యాభీక్షణే ముఖం ।
దక్షిణాభిముఖః ప్రోక్తః శివోఽసౌ బ్రహ్మవాదిభిః ॥ ॥ 19 ॥

సర్గాదికాలే భగవాన్విరించి–
రుపాస్యైనం సర్గసామర్థ్యమాప్య ।
తుతోష చిత్తే వాంఛితార్థాంశ్చ లబ్ధ్వా
ధన్యః సోపాస్యోపాసకో భవతి ధాతా ॥ ॥ 20 ॥

య ఇమాం పరమరహస్యశివతత్త్వవిద్యామధీతే స సర్వపాపేభ్యో ముక్తో భవతి ।
య ఏవం వేద స కైవల్యమనుభవతి

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి దక్షిణామూర్త్యుపనిషత్సమాప్తః**